SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

302146

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 167



విజయవాడ, శనివారం 18-9-1965 THE ANDHRA PATRIKA MORNING * * 4 పుటలు 8 పైసలు

చైనా తిరిగి దాడి జరిపితే కృత నిశ్చయంతో భారత్ ప్రతిఘటన



లాహోర్ రంగంలో ఇటీవల మన సైనికులు పట్టుకున్న పాకిస్తానీ పాటన్ టాంక్. ఈ 47 మార్క్ పాటన్ టాంక్ బరువు 45 టన్నులు. దీనిలో ప్రధానమైన ఆయుధం 90 మిల్లిమీటర్ల ఫిరంగి, రెండు 7.62 మిల్లిమీటర్ల మరతుపాకులు కూడా దీనిపై అమర్చివుంటాయి. ఇది మూడుగాక 12.75 మిల్లిమీటర్ల ఎయిర్ క్రాఫ్ట్ మరతుపాకులను గూడ ఈ టాంకుమీద అమర్చవచ్చును.

లోక్ సభలో ప్రధాని ఉద్ఘాటన: పెకింగ్ ఆరోపణలకు తిరస్కృతి

పశు బలానికి బెదరి తల ఒగ్గబోమని శ్రీ శాస్త్రి ప్రకటన: సిక్కింసరిహద్దువైసంయుక్తతనిఖీకిసమ్మతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:

సిక్కింకు సంబంధించి భారతదేశంపై చైనా చేసిన ఆరోపణలను ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తిరస్కరిస్తూ, ఒక వేళ చైనా దాడి జరిపే పక్షంలో భారత దేశం కృత నిశ్చయంతో ఎదుర్కొనగలదనీ, చైనా సైనిక శక్తిని చూచి మనం మన స్వాతంత్ర్య రక్షణకు జరిపే కృషిలో బెదరిపోమనీ ఉద్ఘాటించారు.

సిక్కిం టిబెట్ సరిహద్దులో భారత-చైనా సంయుక్త బృందం తనిఖీ జరపాలన్న చైనా సూచనను భారత్ ఆమోదించిందని ప్రధాని తెలిపారు. చైనా ప్రస్తుత పరిస్థితిని ఆసరాగా తీసుకొని భారత్ పై దాడి చేయదని తాను ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

నూతన సరిణామాన్ని గురించి కొలంబో రాజ్యాలకు తెలియజేసినట్లు కూడా ఆయన లోక్ సభలో ప్రకటించారు.

చైనాకు ఈ దిగువ తీరులో సమాధానం వ్రాస్తున్నట్లు శ్రీ శాస్త్రి తెలిపారు.

అంతర్జాతీయ సరిహద్దును దాటవద్దని భారత ప్రభుత్వం, తన సార్వభౌమత్వాలకు, భద్రతకు

చైనీయులు తమ పత్రంలో చేసిన ఆరోపణలు కేవలము నిరాధారమైనవని భారత ప్రభుత్వానికి సంపూర్ణమైన నమ్మకం కుదిరిందని అన్నారు.

భారత సిబ్బంది, విమానాలు, తమకు ఇవ్వబడిన ఆదేశాలను పూర్తిగా పాటించాయనీ, తూర్పు, మధ్యరంగాలలో, అంతర్జాతీయ సరిహద్దులను, పశ్చిమరంగంలో వాస్తవిక అదీన రేఖను ఎక్కడా, ఎప్పుడూ అతిక్రమించలేదనీ జాగ్రత్తగా దర్యాప్తు జరిపిన అనంతరం భారతప్రభుత్వం సంతృప్తిచెందింది:

పశ్చిమ, తూర్పు, మధ్య రంగాలలో భారత భూభాగంలోని మనిషాల ప్రాంతాలు తమకు చెందినవంటూ చైనా ఈ పత్రంలో పేర్కొన్న వాదాన్ని, అది చేసిన ఆరోపణను భారతప్రభుత్వం తిరస్కరించవలసి వస్తుంది.

ప్రస్తుత పరిస్థితిని ఆసరాగా తీసికొని చైనా భారతదేశంమీద దాడి చేయదని మనం విశ్వసిస్తున్నాము.

మనం పూర్తిగా అప్రమత్తతగా ఉన్నామనీ మనపై దాడి జరిగితే స్వాతంత్ర్య రక్షణార్థం కృతనిశ్చయంతో పోరాడగలమనీ

సిక్కిం, టిబెట్ సరిహద్దులలో భారత

(మిగతా 2వ పేజీలో)

చైనా దాడిచేస్తే భారత్‌కురష్యామద్దతు

సోవియట్ వర్గాల వెల్లడి

మాస్కో, సెప్టెంబర్ 17:

మూడు రోజులలో సిక్కిం సరిహద్దులో సైనిక స్థావరాలు తొలగించనిచో తీవ్ర పరిస్థితు లేర్పడగలవని భారత్‌ను బెదిరిస్తూ పంపిన శ్రీముఖాన్ని చైనా అధులు జరిపినట్టయితే భారత్‌కు రష్యా సహాయకారి కాగలదని అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు

భారత్‌కు యుద్ధ ప్రసారం ఆయుధాల సరఫరాను కొనసాగించడానికి రష్యా నిశ్చయించుకొన్నదని కూడా అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది.

రష్యాలో భారత రాయబారి శ్రీ కౌల్ నేడు సోవియెట్ ప్రధాని కోసిగిన్, విదేశాంగ మంత్రి గ్రోమికోలతో విడివిడిగా సమావేశాలు జరిపారు.

భారత్—పాకిస్తాన్ వివాదం గురించి, యుద్ధ విరమణకు ఉథాంట్ విజ్ఞప్తిపై భారత్ సమ్మతి వ్యక్తపరచడం, పాకిస్తాన్ దానికి వ్యతిరేకించడం మున్నగు విషయాలను గురించి వీరు చర్చించినట్టు తెలుస్తున్నది.

త్రిపుర సరిహద్దులో కాల్పులు

షిల్లాంగ్, సెప్టెంబర్ 17 : బుధవారం, గురువారంనాడు త్రిపుర—తూర్పు పాకిస్తాన్ సరిహద్దు లోని శ్రీమంతపూర్, రురా పూర్ జరిపారు.

శాస్త్రితో బౌల్స్ చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17: భారత దేశంలోని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ నేడిక్కడ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకొన్నారు. సిక్కిం విషయమై చైనా పంపిన లేఖను తెలియ చెప్పారు.

మూడు రోజుల గడువుతో భారత్‌కు చైనా శ్రీముఖం

సిక్కిం సరిహద్దు స్థావరాలు తొలగించకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని బెదరింపు

పెకింగ్, సెప్టెంబర్ 17:

చైనా సిక్కిం సరిహద్దుపైగాని, సరిహద్దు అవలగాని గల సైనిక స్థావరాలన్నింటిని మూడు రోజులలోగా తొలగించివేయాలని, లేదా తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుందని కమ్యూనిస్టు చైనా నేడు భారత దేశాన్ని హెచ్చరించింది

ఈ హెచ్చరికతో కూడిన ఒక లేఖను చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ నేటి (శుక్రవారం) ఉదయం పెకింగ్‌లోని భారత్ దౌత్య ప్రతినిధికి అందజేసినట్లు నవచైనా వార్తా సంస్థ వెల్లడించింది.

విదేశాంగ శాఖలోని ఆసియా వ్యవహారాల విభాగం ఉప మంత్రి శ్రీ యూంగ్ పంగ్—మా నేటి తెల్లవారుజామున ఒంటి గంట తర్వాత భారత దౌత్య ప్రతినిధి శ్రీ జె. ఎన్. మెహతాను తమ కార్యాలయానికి పిలిపించి, సెప్టెంబర్ 16వ తేదీ నాడు ఆ లేఖను అంద చేశారని వార్తా సంస్థ వివరించింది.

చైనా—భారత్ సరిహద్దుపైన, చైనా—సిక్కిం సరిహద్దుపైన భారత సేనలు జరుపుతున్న "ఉల్లంఘన చర్యలను, కవ్వింపు చర్యలను" ఈ లేఖలో నిశితంగా ఖండించారు.

చైనా—సిక్కిం సరిహద్దులో చైనా భూభాగంలో గల సైనిక స్థావరాలను, సరిహద్దుపై గల స్థావరాలను తమ లేఖ అందిన మూడు రోజుల లోపల, భారతదేశం తొలగించివేయాలని లేఖలో కోరారు.

రెండు సరిహద్దుల పొడవునా అక్రమ ప్రవేశం చర్యలకు భారతదేశం వెంటనే స్వస్తి చెప్పాలని, అపహరించుకొని పోయిన సరిహద్దు ప్రాంతం ప్రజలను, పశువులను తిరిగి తమకు అప్పగించి వేయాలని, సరిహద్దును దాటి తమను చికాకు పరిచే దాడులను ఇక మీదట జరుపబోమని వాగ్దానం చేయాలని కూడా చైనా కోరింది.

లేని పక్షంలో ధాయమూలంగా సంభవించే తీవ్ర పరిణామాలన్నింటికి, భారత ప్రభుత్వమే పూర్తి బాధ్యతను వహించవలసి ఉంటుందని చైనా హెచ్చరిక చేసింది.

1962 పోరాటం అనంతరం భారత విమానాలు గాని సదాతి దళాలు గాని 30 సార్లకు పైగా సరిహద్దును ఉల్లంఘించాయని చైనా ఆరోపించింది.

చైనాపై దురాక్రమణ జరపడం కోసం

(మిగతా 3 వ పేజీలో

ప్రమాదకర పరిస్థితి

బ్రిటిష్ విదేశాంగమంత్రి వ్యాఖ్య

లండన్, సెప్టెంబరు 17 : సిక్కిం సరిహద్దు విషయమై భారత్‌కు చైనా చేసిన తుది హెచ్చరిక "తీవ్రతరమూ, ప్రమాదభూయిష్ఠమూ అయిన పరిణామం" అని బ్రిటిష్ విదేశాంగశాఖామంత్రి శ్రీ మైకేల్ స్టీవర్ట్ నేడిక్కడ ప్రకటించారు.

చైనా బెదరింపుకు పాక్ వర్గాల హర్షం

కరాచీ, సెప్టెంబర్ 17—భారత్‌కు చైనా పంపిన శ్రీముఖం విషయంలో అధికార వర్గాలవారు ఏమీ వ్యాఖ్యానించకపోయినా, పెక్కునుంది రాజకీయ పరిశీలకులు చైనా చర్య ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో పాకిస్తాన్‌కు ప్రత్యక్షంగా సహాయం చేయడమేనని అభిప్రాయ పడుతున్నారు.

చైనా చర్య పాకిస్తాన్‌కు రాజకీయ సమర్థనగాను, పరోక్షంగా సైనిక సమర్థనగాను ఇక్కడ భావించబడుతున్నది. చైనా బెదిరింపును పాకిస్తాన్ రేడియో పూర్తి సంతృప్తితో పలుమార్లు ప్రసారం చేసింది.

పోరాటం విరమణకు పాకిస్తాన్ భారత్‌లను ఆదేశించాలి

భద్రతామండలి సమావేశంలో ఉథాంట్ సూచన; దురాక్రమణదారెవరో తేల్చాలని చాగ్లా వాదం

ఐక్యరాజ్య సమితి, సెప్టెంబరు 17:

పోరాటం నిరమించవలసిందని భారత్, పాకిస్తాన్‌లకు ఆదేశించవలసిందిగా ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడు భద్రతా మండలికి సూచించారు.

ఐక్యరాజ్యసమితి సహకారంతో, ఒక తటస్థ ప్రాంతంలో భారత్—పాక్ అధినాయక సమావేశం జరగాలని కూడా ఉథాంట్ సూచించారు.

భారత, పాక్ రాజధానులకు ఉథాంట్ దవుత్యయాత్రా ఫలితాలపై నివేదికను చర్చించే నిమిత్తం భారత ప్రమాణికకాలం ప్రకారం నేటిరాత్రి 8—30 గంటలకు భద్రతామండలి సమావేశమైనది.

భారత్ ఉపఖండానికి తమ దవుత్యయాత్రను క్షుణ్ణంగా సమీక్షించిన పిమ్మట, పోరాటం విరమించాలన్నదే ఉభయపక్షాల మధ్యలిక వాంఛ అని ఉథాంట్ అన్నారు.

యుద్ధవిరమణను సాధించడమనే తక్షణ కర్తవ్యతతోనే విషయంతో భద్రతామండలికి, పోరాడుతున్న ఆ రెండు దేశాలకు ఉపకరించగలవనే భావంతో తాను కొన్ని సూచనలు చేస్తున్నట్టు ఉథాంట్ పేర్కొన్నారు.

భద్రతామండలి ఇదివరలో ఏలో ప్రమాదభరితమైన సందర్భంలో నిజయవంతంగా వ్యవహరించిన సరళిలోనే ఇప్పుడు కూడా మెలగవచ్చునని ఆయన అన్నారు.

భారత, పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్న ప్రస్తుత పోరాటంలో ఎవరు దురాక్రమణదారు అనే విషయాన్ని ముందుగా భద్రతామండలి నిర్ణయించాలి" అని భారత ప్రతినిధి శ్రీ యస్. సి. చాగ్లా కోరారు.

సియాల్‌కోట్ రంగంలో శత్రువు తిరోగమనం

గత 24 గంటలలో 33 శత్రు టాంకుల ధ్వంసం: పాక్ విమాన స్థావరాలకు నష్టం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:

సియాల్‌కోట రంగంలో భీకర సమరం కొనసాగుతున్నట్లు తాజా సమాచారం తెలుపుతున్నది లాహోర్ రంగంలో శత్రు బలాలను పూర్తిగా తుడిచిపెట్టే కార్యక్రమాన్ని భారత సేనలు ఉధృతంగా కొనసాగిస్తున్నాయి

ప్రమాదకర ప్రాంతంపై దాడులు జరిపి, మన విమానాలు సురక్షితంగా వాటిస్థావరానికు తిరిగివచ్చాయి. విమానాలకు ఎక్కడా శత్రుప్రతిఘటన తటస్థించనలేదు.

రాజస్థాన్ సరిహద్దులోని మన స్థావరాలపై శత్రుస్థావరాలనుంచి కాల్పులు జరిగాయి. మన బలాలు దృఢంగా ఎదురులేకుండా జరిపాయి.

జమ్ము—సియాల్‌కోట రంగంలో ఇంతవరకు 170 పాక్ టాంకులు ధ్వంసం కావడం కాని, పట్టుబడడం కాని జరిగిందని ఇక్కడ అధికారయుతంగా తెలియజెప్పింది.

వీటిలో 33 టాంకులు గత 24 గంటలలో ధ్వంసం కావడం జరిగింది.

సమీప భవిష్యత్తులో పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై దాడి జరిపేటట్టు కనిపిస్తుంది. పాకిస్తాన్ వైమానిక స్థావరాలు ఇప్పటికే ధ్వంసమైనట్టు తెలుస్తున్నది.

న్యూయార్క్ పత్తిమార్కెట్

న్యూయార్క్, సెప్టెంబర్ 17

ప్రారంభం ధర 29.45

ముగింపుధర

గంటల పంచాంగము

శ్రీ విశ్వావసువామ సం. భాద్రపద బ॥ అష్టమి 1965 సం. సెప్టెంబరు 18 శుక్రవారం శుభ॥ అష్టమి: రా. 1–28; ఏప్రిలు: రా.11—25; వర్జ్యం: ఉ.5—52 మొదలు 7—24 వరకు.

1965 సం. సెప్టెంబరు 19 ఆదివారం ఆది॥ నవమి: రా. 11—14; అర్ద్రా: రా. 10—0; వర్జ్యం: ఉ. 7—19 మొదలు 8—49 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
పొరుంబ నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసువామ సం. భాద్రపద బ॥ అష్టమి
శనివారం

చైనా హెచ్చరిక

—:o:—

భారత, పాకిస్తాన్‌ల తగాదాలో చైనా అనుసరించిన స్వరూపం ఇప్పుడు బయటపడి పోయింది. సిక్కింసరిహద్దులలో భారతరక్షణ నిర్మాణాలను ఎత్తివేయవలసిందని అంటూ ఇప్పుడు అందజేసిన ఉత్తరం-అది ఉత్తరమా? శ్రీముఖమా?-చైనా అనుసరించిన తత్వమే గాక భారతి, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం సమసిపోవడం ఆ దేశానికి ఏ విధంగానూ ఇష్టం లేదని, అవసరమైతే తాను కూడ జోక్యంచుకొని ఆ యుద్ధాన్ని విస్తరింప చేయగలనని పెకింగ్ ప్రకటనవల్ల వ్యక్తంఅవుతోంది.

సిక్కిం ఉన్నదంటే ఆ దేశం రక్షణ భారం అంతా భారత [illegible] సిక్కిం [illegible] ఉన్నదని [illegible] ఈ [illegible] వలసిఉంటుంది ఈ విషయాన్ని చైనా, చైనా తాబేదారులు గ్రహించడం అవసరం. ఈ నూతన సామ్రాజ్య వాదాన్ని సవరించ ఎంతమాత్రం సహించదు.

—:o:—

చైనా పైఖరిపై రష్యా విమర్శ

మాస్కో, సెప్టెంబర్ 16 భారత పాకిస్తాన్ వివాదం ప్రజ్వలింపచేసే ప్రకటనలు చేస్తున్నందుకు చైనా పై సోవియట్ రష్యన్ ఎత్రికలు తమ విమర్శలను సరోక్షంగా కొనసాగిస్తూనే వున్నవి.

ఈ సందర్భంలో భారత—రష్యా మైత్రి భారత నిబంధ విధానాన్ని గురించి రష్యా పత్రికలు ప్రస్తావించినవి.

చైనా పేరు పెట్టి చెప్పకపోయినా, ఈ పత్రికలు ప్రకటించే వ్యాసాలు భారత ఉపఖండంలో యుద్ధ ప్రణాళికకు చైనా చేస్తున్న యత్నాలను విమర్శిస్తూన్న వనడంలో ఎట్టి సందేహం లేదు.

కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణను గురించి కూడా సోవియట్‌పత్రికలు విమర్శించినవి.

సోవియట్ వార పత్రిక "మాస్కో న్యూస్" చేసిన వ్యాఖ్యానంలో ఈ విషయాలు స్పష్టమవుతాయి.

ఈ పత్రిక ఇలా పేర్కొన్నది: "పరిష్కారానికి మార్గమేది? కాశ్మీర్‌లో 1947 లో జరిగిన సంఘటనలు సైనికమార్గాల ద్వారా వివాదం పరిష్కారం కాదని స్పష్టం చేసినవి. అయితే ఒక మార్గం ఉంది. సాధ్యమయినంత త్వరలో యుద్ధవిరమణ చేసి, విజ్ఞతను, నిగ్రహాన్ని ప్రదర్శించి, శాంతియుత పద్ధతులద్వారా మాత్రమే అన్ని వివాదాలు పరిష్కరించుకోవాలి".

పాకిస్తాన్ ఎగుమతుల నిలుపుదల

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 : మన దేశం నుంచి పాకిస్తాన్‌కు అన్నిరకాల ఎగుమతులు సెప్టెంబరు పది నుంచి నిలుపు చేయబడ్డాయి. శ్రీ హెచ్. వి. కామత్ చేసిన ప్రశ్నకు శ్రీ మనుభాయిషా షా జవాబు నేడు లోక్‌సభలో చెప్పారు.

భారత్ వైమానిక నిఘా బృందాల వీరోచిత పాత్ర

సియాల్‌కోటురంగంనుంచి, సెప్టెంబర్ 17 : దేశరక్షణలో భారత సైన్యానికి చెందిన శతఘ్నులు, టాంకులు, వైమానిక దళానికి చెందిన విమానాలు నిర్వహిస్తున్న పాత్రను గురించి ప్రతిఒక్కరికి తెలుసు. అయితే మన శతఘ్నిదళాలు శత్రుటాంకులపైన, శతఘ్నులపైన, స్థావరాలపైన గురితప్పకుండా దెబ్బతీయడంలో తోడ్పడుతున్న భారత వైమానిక నిఘా బృందాలు చేస్తున్న అతి ముఖ్యమైన కృషిని గురించి చాలా కొద్దిమందికి మాత్రమే తెలిసి ఉంటుంది.

మొదట పూంచ్, జౌబ్‌రంగాలలోను, తర్వాత ఇతర రంగాలలోను జరిగిన పోరాటంలో ఈ బృందాల సభ్యులు మన సామర్థ్యాన్ని, ప్రతిభను, కౌశల్యాన్ని నిరూపించుకొన్నారు. ఈ సభ్యులు నడిపే విమానాలు చాలా నెమ్మదిగా ప్రయాణం చేస్తాయి. శత్రు విమానాలు జరిపే దాడులకు, క్రింద నుంచి శత్రు శతఘ్నులు జరిపే కాల్పులకు ఈ విమానాలు గురిఅయ్యే ప్రమాదం ఉంది. అయినప్పటికి మన వైమానికులు ఎంతో మెళుకువతోను, సమర్థతతోను శత్రుస్థావరాల పైగాని విమానాలను నడిపి, వివరాలను సేకరించుకుని రాగలుగుతున్నారు.

శత్రు పాటన్ టాంకులపై భారతీయ శతఘ్నుల కాల్పులు జరపడానికి కూడా ఈ బృందాలవారు ఎంతగానో సహాయపడుతున్నారు. ఈ బృందాలకు చెందిన విమానాలు ఉదయంనుంచి సాయంకాలము వరకు నిఘా కృషిరోనే నిమగ్నమై ఉంటాయి. ఒక్కొక్కసారి చీకటిపడిన తర్వాత కూడా అవి విధినిర్వహణలో పాల్గొంటాయి. శత్రు కాల్పులనుంచి ఈ విమానాలు తప్పించుకొనడానికి ఒకేఒక ఆయుధం ఉంది. అది వైమానికుని ప్రతిభ, నైపుణ్యం.

భారత వైమానిక నిఘా బృందం సభ్యులు ఇప్పటివరకు ఎన్నో సాహసకృత్యాలు చేశారు. శత్రుస్థావరాలపై నిఘాకువెళ్లిన ఒక విమానం శత్రు శతఘ్నుల కాల్పులవల్ల బాగా దెబ్బతినిపోయింది. ఇంజనుపైభాగం ఊడిపోయింది. అయినప్పటికి దాని చోదకుడు ధైర్యాన్ని కోల్పోకుండా, ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా 90 నిముషాలసేపు శత్రుస్థావరాలపై విహరించి, మన శతఘ్నులు ఆ స్థావరాలపై గురి తప్పకుండా కాల్పులు జరపడానికి అవసరమైన మార్గ దర్శకత్వం నెరపారు.

మరొక సందర్భంలో ఇంకొక నిఘా విమానం చోదకుడు, తన విమానాన్ని ఒక కాలువ ప్రాంతంలో దించేముందు మూడు శత్రు విమానాలు మధ్యగా తప్పించుకుని వచ్చారు.

రానియన్ గ్రామం తిరిగి భారత్ వశం

లాహోర్‌రంగంనుంచి, సెప్టెంబర్ 17: వాఘాకు ఉత్తరంగా తొమ్మిది మైళ్ల దూరంలో ఉన్న రానియన్ గ్రామంనుంచి పాకిస్తానీ సైనికులను, భారత సైన్యం గెంటివేసింది.

పాకిస్తాన్ సైనికులు పదిరోజులక్రితం రానియన్ గ్రామం దగ్గరగల ఒక చిన్న పోలీసు చౌకీని ఆక్రమించుకొన్నారు.

భారత భూభాగాన్ని కబళించేందుదానికి పాకిస్తానీయులు చేసిన ప్రయత్నాలను భారత సైన్యం విజయవంతంగా ఎలా అడ్డుకొనినది అప్పుడు తెలియవచ్చింది. ఆ ప్రాంతంలో పర్యటించిన భారత పత్రికా నిఘాదళాల బృందంవారు ఇందుకు సంబంధించిన వివరాలను సేకరించారు.

పాకిస్తాన్ సైనికులు టాంకుల మద్దతుతో రానియన్ గ్రామాన్ని దాటి మున్జే గ్రామం వైపు పురోగమించినప్పుడు మన సేనలు వారిని నిలువరించాయి. మున్జే గ్రామంలో ఉభయ సేనలమధ్య పోరాటం జరిగింది. శత్రుసేనలు ఒక టాంకును వదలిపెట్టి పలాయనం చిత్తగించారు. అప్పుడు మన సైనికులు ముందుకు వెళ్లి రానియన్‌ను తిరిగి వశం చేసుకున్నారు.

ఆ తర్వాత టాంకుల సహాయంతో మన సైనికులు పురోగమించి ఛఛోగిల్ పాథార్, ఛఛోగిల్ ఉఠార్ అనే రెండు పాకిస్తానీ గ్రామాలను ఆక్రమించుకొన్నారు.

ఈ ప్రాంతంలో తమ లక్ష్యం నెరవేరినదని మన సైనికాధికారి అన్నారు.

లూధియానాపద్ద పాక్ విమానం కూల్చివేత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 : గత 24 గంటలలో విమానయుద్ధాలలో రెండు పాకిస్తానీ ఎఫ్—86 సాబర్‌జెట్ విమానాలను భారత విమానదళం కూల్చివేసింది.

ఒక విమానం నేటి మధ్యాహ్నం లూధియానావద్ద, రెండవది నిన్న కనూర్ ప్రాంతంలో పోరాటంలోను కూల్చివేయబడినవి.

సియాల్‌కోటురంగంలో పాకిస్తానీటాంకులపై భారత విమానదళానికి చెందిన నాలుగు కాన్‌బెర్రా విమానాలు దాడిచేసి, శత్రువుల టాంకులకు బాగా నష్టం కలిగించినవి.

—:o:—

భారత్-పాక్ పోరులో చైనా జోక్యావకాశం

అమెరికా విదేశాంగశాఖ తీవ్ర ఆందోళన

వాషింగ్టన్, సెప్టెంబర్ 16: భారత్—పాకిస్తాన్‌ల మధ్య ప్రస్తుతం జరుగుతున్న పోరాటంలో చైనా జోక్యం కల్పించుకొని క్లిష్ట పరిస్థితి కల్పించే అవకాశం గురించి అమెరికా విదేశాంగ శాఖ నేడు తిరిగి "తీవ్ర ఆందోళనను" వ్యక్త పరిచింది.

వార్సాలో అమెరికా చైనా రాయబారులు నిన్నటి రోజున చర్చలు జరిపిన పిమ్మట వాషింగ్టన్‌లో నేడు అధికార ప్రతినిధి తిరిగి ఆందోళనను వ్యక్త పరుస్తున్నారన్నది గమనార్హం.

సమితి శాంతి యత్నాలను అమెరికా బలపరుస్తున్నదనీ, అయితే భారత్, పాక్ పోరాటం విషమించడానికి దారి తీసే పరిణామాలను గురించి ఆందోళన చెందుతున్నదని అధికార ప్రతినిధి అన్నారు. జీన్‌రస్క్ చైనాకు హెచ్చరిక చేసిన విషయం అయన పేర్కొన్నారు.

భారత. పాక్ పోరాటంలో చైనా జోక్య ప్రమాదం

సమితి వర్గాలలో చర్చ

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 17 : భారత ఉపఖండంలో పోరు విరమింప చేసేందుకు సమితి ప్రధానకార్యదర్శి ఉథాంట్ జరిపిన విఫల ప్రయత్నంగూర్చి, సమితి ఇకమీదట తీసుకొనకొనదగు చర్యను గూర్చి భద్రతామండలి సభ్యులు గతరాత్రి తమలోతాము ఇష్టాగోష్ఠి [illegible] ఉథాంట్ కృషివల్ల కలిగిన పరిణామాలు [illegible] వరకు ప్రదర్శిస్తూ వచ్చిన అననుకూల ధోరణినిగూర్చి, భారత పాక్ తగాదాలో జోక్యం కలిగించుకోగలమని చైనీయులు కొత్తగా చేసిన బెదరింపుగూర్చికూడా మండలి సభ్యులు చర్చించారు.

సిక్కింలోని చౌకీలను మూడు రోజులలో తొలగించవలసినదంటూచైనీయులుభారతదేశానికి పంపిన శ్రీముఖం నంగతి సాయంత్రం పొద్దు పోయాక తెలిసింది. ఈవిషయం సమితి ప్రధాన కార్యదర్శికి వెంటనే తెలియజేయడం జరిగింది. అంతకు రెండు గంటలక్రితమే ఆయన తమ పర్యటన ముగించుకునివచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు.

భద్రతా మండలి శుక్రవారం ఉదయం 10.30 గంటలకు (భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు) తిరిగి సమావేశమవుతుంది. శ్రీ ఠాంట్ మండలి సభ్యులకు మరొక నివేదిక సమర్పిస్తారు.

భారత, పాకిస్తాన్ దేశాలకు తాము చేసిన సూచనలను, అందుకు అవి ఇచ్చిన ప్రత్యుత్తరాలను పొందుపరుస్తూ సమితి ప్రధాన కార్యదర్శి నిన్న ఒక ప్రాథమిక నివేదిక సమర్పించారు.

భారతదేశానికి చైనా పంపిన శ్రీముఖం ఈ లోగా ఇక్కడ దౌత్యవర్గాలవారి దృష్టిని ఆకర్షిస్తోంది.

పెకింగ్ బెదరింపును యథాతథంగా విస్మరించి, ఎవరికి వారు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సంసిద్ధం కావాలని కొందరు భావిస్తున్నారు. అయితే ఇందులోరాజకీయమైన బుకాయింపు కొంత ఉన్నదనీ, ప్రమత్తం అనపరిస్తున్న దుస్సాహసపూరిత పంథానుంచి పాకిస్తాన్ వైదొలగ కుండా చేయడం, పోరు విరమణవిజ్ఞప్తులను అది పెడచెవిని పెట్టేట్లు చేయటం చైనీయుల ప్రధాన లక్ష్యమని మరికొందరు పేర్కొన్నారు.

పాకిస్తానీయులు యుద్ధరంగంలో దెబ్బ తింటున్న ప్రస్తుత తరుణంలో చైనా నుంచి ఈ బెదరింపు రావటం, రాజకీయ లక్ష్యాలు వెనవేరితే తప్ప ఒక పరిష్కారానికి రాకూడదని పాకిస్తాన్‌లో వాదిస్తున్న వర్గాన్ని బలపరచే ప్రయత్నమేనని ఇక్కడ వ్యాఖ్యానిస్తున్నారు. అయితే పాకిస్తాన్‌కు తోడ్పడేందుకు చైనా వెంటనే ఎలాంటి చర్యకు దిగకుండా 72 గంటల వ్యవధిని ఇచ్చి వుండటం ఇక్కడ గమనించారు.

భద్రతా మండలికి ఉథాంట్ నివేదిక సమర్పించిన అనంతరం భారత పాకిస్తాన్ దేశాల ప్రతినిధులు ప్రసంగించేందుకు మండలి అవకాశం కల్పించవచ్చునని ప్రస్తుతం సూచనలను బట్టి అనుకుంటున్నారు.

ఆ మీదట మండలి సభ్యులు, పరిస్థితి పరిశీలించి, దరిమిలా తీసుకొనదగు చర్యను గూర్చి ఆలోచించేందుకు సమావేశాన్ని వాయిదా వేయవచ్చు.

చైనీయుల శ్రీముఖం వల్ల సమస్యలు జటిలమై, ప్రపంచంలో మరింత తీవ్ర పరిస్థితి ఏర్పడిందనీ, తత్పర్యవసానంగా పాకిస్తాన్ వాదం బలహీనం కాక తప్పదనీ దౌత్య వర్గాల వారు గత రాత్రి అభిప్రాయపడ్డారు.

ఇంతకు మునుపు ఉథాంట్ ప్రాథమిక నివేదికను వెల్లడించటం జరిగింది. పోరు విరమణ జరగాలనీ, శాస్త్రి—అయూబ్ సమావేశం కావాలనీ ఉథాంట్ చేసిన రింపులను అమెరికా, భద్రతా మండలి శాశ్వత సభ్యత్వం లేని రాజ్యాలు భావిస్తున్నట్లు తెలియవచ్చింది.

—:o:—

వ్యాఖ్యకు అమెరికా నిరాకరణ

వాషింగ్టన్, సెప్టెంబర్ 17 : భారత్‌కు తీవ్రహెచ్చరిక చేస్తూ చైనా పంపిన లేఖపై వ్యాఖ్యానించడానికి అమెరికా విదేశాంగ శాఖ నిరాకరించింది. అయితే ఆ హెచ్చరిక వార్త ఇక్కడ ఆందోళనను మాత్రం కలుగజేసింది.

చైనా దాడిచేస్తే తీవ్ర ప్రతిఘటన

(1 వ పేజీ తరువాయి)

పులు లేకుండా సరిహద్దుల మీదుగా దాడి జరిగినప్పటికీ, ఉభయపక్షాలకు గౌరవప్రదమైన విధంగా పరిష్కరించుకునేందుకుభారత ప్రభుత్వం నిలకడగా ప్రయత్నించింది".

చైనా సైనిక శక్తి మనం మన ప్రాదేశిక సమగ్రతను రక్షించుకొనడంలో మనలను బెదరించజాలదనికూడా ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

కొలంబో రాజ్యాలకు పరామర్శ

ఈ నూతన పరిణామాలను గురించి కొలంబో రాజ్యాలకు తెలియజేయడం జరిగినట్లు ప్రధానమంత్రి రాజ్యసభలో శ్రీ వాజపాయ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

చైనాకు భారత్ పంపిన సమాధానంలోని వివరాలివి :

"చైనా ప్రభుత్వం భారత్—చైనా సరిహద్దు సమస్యను లేవదీసినప్పటినుంచి ఈ సమస్యను శాంతియుతంగా, గౌరవప్రదంగా పరిష్కరించుకొనడానికి భారత ప్రభుత్వం తీవ్రప్రయత్నాలు చేస్తూవచ్చింది. 1962 అక్టోబర్‌లో సరిహద్దుపై చైనా దురాక్రమణ జరిపినప్పటికి కూడా ఉభయ పక్షాలకు గౌరవప్రదమైన పరిష్కారంలో శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకొనే విధానాన్ని భారత్ అవలంబిస్తూ వచ్చింది.

"భారత ప్రభుత్వం వివిధ పత్రాలలో పేర్కొన్నట్టు, మధ్య, తూర్పు రంగాలలో అంతర్జాతీయ సరిహద్దును, పశ్చిమరంగంలో వాస్తవాదీనరేఖ అని పిలువబడేదానిని అతిక్రమించవద్దని తన సాయుధబలాలకు భారత ప్రభుత్వం గట్టిగా ఆదేశించింది.

"భారత సైనికులు, విమానాలు ఈ ఆదేశాలను పూర్తిగా పాటించినవని, అంతర్జాతీయ సరిహద్దును, వాస్తవాధినరేఖను ఎప్పుడూ అధిగమించలేదని భారత ప్రభుత్వం సంతృప్తి చెందినది.

అందువల్ల చైనాపత్రంలో పేర్కొనబడిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని భారత ప్రభుత్వం అభిప్రాయపడింది. భారత ప్రభుత్వం ఈ ఆరోపణలను త్రోసిపుచ్చుతున్నది. పశ్చిమ, మధ్య, తూర్పు రంగాలలో సరిహద్దులలోని భారత భూభాగాలు తనవని పేర్కొంటున్న చైనా వాదాలను భారత ప్రభుత్వం అంగీకరించజాలదు.

"కాశ్మీర్‌ను గురించి, ప్రస్తుత దురదృష్టకరమైన భారత్—పాక్ సంఘర్షణను గురించి చైనా ప్రస్తావించడం చైనా జోక్యం చేసుకొని, యుద్ధవిస్తరణకు యత్నించడమే."

భారత్—చైనాలు ఇటీవల అందజేసుకున్న పత్రాల ప్రతిపదికను గురించి శ్రీ శాస్త్రి సభలో ప్రస్తావిస్తూ, 1962 సెప్టెంబర్‌లో సిక్కిం—టిబెట్ సరిహద్దులో సిక్కింనైపున రక్షణ స్థావరాలు కొన్ని నిర్మించబడినవని తెలిపారు. 1962 నవంబర్‌లో చైనా కాల్పులవిరమణ జరిపిన తర్వాత ఇవి ఆక్రమణలో లేవన్నారు. ఈ స్థావరాలు తమవైపున వున్నట్టు చైనా ఆరోపించినప్పటినుంచి, అక్కడ వాస్తవపరిస్థితులను గురించి పరిశీలించేందుకు స్వతంత్ర పరిశీలకుని పంపవలసిందిగా భారత్ సూచిస్తూ వచ్చిం దన్నారు.

దురదృష్టవశాత్తు చైనా ఈ సక్రమమైన ప్రతిపాదనను ఆమోదించలేదని, సంయుక్త పర్యవేక్షణ కావాలన్న తన సూచనను పునరుద్ఘాటించిందని శ్రీ శాస్త్రి చెప్పారు.

"చైనావాదం సరియైనది కాదని భారత్ తెలిసింది. అయితే భారత్ శాంతిని ప్రగాఢంగా వాంఛిస్తున్నందువల్ల, ఈ వాదాన్ని తమ దురాక్రమణకు నెపంగా చైనా పేర్కొనకుండా చేసేందుకుగాను, టిబెట్‌ప్రాంతంలో భారత్ సైనికులు స్థావరాలు నిర్మించినట్టు ఆరోపిస్తున్న సిక్కిం—టిబెట్ సరిహద్దులో సంయుక్త పర్యవేక్షణకు మనకు అభ్యంతరం లేదని కూడా చైనాకు తెలిపాము" అని శ్రీ శాస్త్రి వెల్లడించారు.

అధికారస్థాయిలో ఇరుపక్షాలకు అనుకూలమైన తేదీన, సాధ్యమయినంత త్వరలో ఈ తనిఖీ ఏర్పాట్లు చేయడానికి భారత ప్రభుత్వం సిద్ధంగావున్నదని ప్రధానమంత్రి చెప్పారు.

శత్రుమేరకు భారత ప్రభుత్వం చైనాకు సమాధానం పంపినదని శ్రీ శాస్త్రి చెబుతూ, చైనా ప్రభుత్వం ఇందుకు అంగీకరించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

చైనా దురుద్దేశాలపట్ల సభవారు అందోళన చెందుతున్నారని తనకు తెలుసునని, చైనా ప్రస్తుత పరిస్థితిని అదనంగా తీసుకుని

పాక్ సైన్య వెనుకంజ

సియాల్‌కోట రంగంలో మరో 29 శత్రుటాంకులు ధ్వంసం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 :

సియాల్‌కోట రంగంలో శత్రువుల కవచదళాలకు భారత సేనలు నిన్న విపరీతమైన నష్టాన్ని కలుగజేశాయి. 29 పాటన్ టాంకులను ధ్వంసం చేశారు.

వీటిలో 14 టాంకులను రెండున్నర నిముషాలలో నాశనం చేశాయి ఈ టాంకు లన్నిటినీ భూమిమీద నుంచి జరిపిన కాల్పులవల్లనే ధ్వంసం చేశారు భారత సైనికదళాలు ఈ రంగంలోనే మరికొన్ని టాంకులను ధ్వంసం చేశాయి

భూమి మీద నుంచి యింత ఎక్కువగా పాకిస్తాన్ టాంకులను ధ్వంసం చేయడానికి మన వ్యూహం, కాల్పుల జరపడంలో మన సైనికుల ప్రతిభ కారణం అని తెలుస్తోంది.

సియాల్‌కోట—చావిండా రైలు మార్గానికి సమీపంగా శత్రు సేనలను మన సైన్యాలు గెంటి వేయడంతో, పస్రూర్—సియాల్‌కోట ఉపరైలు మార్గంలో ఇప్పుడు శత్రువుల రైళ్ల రాకపోకలు నిలిచి పోయాయి. సియాల్‌కోట పస్రూర్‌ల మధ్య ఉన్న చావిండా వద్ద శత్రువులు వదలిపెట్టివేసిన పెద్ద మందుగుండు సామగ్రిని మన సైన్యాలు వశపరచుకొన్నాయి.

లాహోర్ రంగంలో ఇఛ్ఛోగిల్ కాల్వ అవతలి వైపుకు శత్రువులు తమ సేనలను ఉపసంహరించుకొని, భారత దళాలపై గుళ్ళ వర్షం కురిపిస్తున్నట్లు తెలుస్తోంది.

సులేమాంకి రంగంలో శత్రువు సేనలను ఉపసంహరించుకొంటున్నారు.

దేరాబాబా నానక్ రంగంలో శత్రువులు మన సేనలు ఒకరొప్పై బకల చిన్న తరహా ఆయుధాలతో కాల్పులు జరుపుకున్నారు.

మన పదాతిదళాలకు మద్దతుగా వైమానిక దళాలు నిన్న దాడిచేసి, ఇఛ్ఛోగిల్ కాల్వపై అనేక వంతెనలను, శత్రు శకటాలను ధ్వంసం చేశాయి.

సర్‌గోధా లాహోర్‌కు అరవై మైళ్ల దూరంలోని వాకోఖుర్మా, మియార్‌వాలీ ఈశాన్యంగా 45 మైళ్ల దూరంలోని అక్వార్ విమానాశ్రయాలపై కూడా మన విమానాలు బాంబులు వేసి, చెప్పుకోతగినంత నష్టాన్ని కలుగ జేసాయి. ఈ దాడులు జరిపిన మన విమానాలన్నీ సురక్షితంగా తిరిగి వచ్చాయి.

ఆదంపూర్ విమానాశ్రయంపై పాకిస్తాన్ విమానాలు బాంబులను వేయలేకపోయాయి.

శాస్త్రి, అయూబ్ సమావేశానికి ఉథాంట్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 : భారత్—పాకిస్తాన్‌లు రెండు "నిజంగా శాంతినే కాంక్షిస్తున్నాయి" అని ఐక్యరాజ్య సమితి కార్యదర్శి ఉథాంట్ నేడు భద్రతా మండలికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

భారత్ ప్రధాని శ్రీ శాస్త్రి, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌మధ్య అధినాయక స్థాయిలో సమావేశం జరగాలని తాను ప్రతిపాదించినట్లు ఉథాంట్ పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు

పనివేళల హెచ్చింపు

హైదరాబాదు, సెప్టెంబర్ 17 : ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలన్నీ ఉదయం 10 గంటలనుంచి సాయంకాలం 5 గంటలవరకు పనిచేస్తాయి. ఈ నిర్ణయం వెంటనే అమలులోనికివస్తుంది. ప్రస్తుతం కార్యాలయాలు 10—30 నుంచి 5 వరకు పనిచేస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితిదృష్ట్యా అదనంగా పనిచేయడానికి మూడున్నర లక్షల ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన వివిధ సంఘాలు సంసిద్ధతను తెలియజేశాయి.

రేషనింగ్, సివిల్ సర్వీస్‌వంటి ఉద్యోగాలు కూడా చేయడానికి ఉద్యోగుల సంఘాలు సంసిద్ధతను తెలిపాయి. ఈవిధంగా పని చేయడంవల్ల వచ్చే అదనపు భత్యాన్ని రక్షణ నిధికి సమర్పిస్తారు.

—:o:—

గురువారం నాడు

సియాల్‌కోట రంగంలో 26 పాక్ టాంకుల ధ్వంసం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16: నేడు సియాల్‌కోట్ రంగంలో జరిగిన పోరాటంలో 26 పాక్ టాంకులు ధ్వంసం చేయబడినట్లు నేటి రాత్రి అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది. అదనగా మరి నాలుగు పాక్ టాంకులను భారతీయ దళాలు వశం చేసుకున్నవి.

భారతీయ దళాలు మెరుపు దాడి జరిపి రెండున్నర నిమిషాలలో 14 టాంకులను ఒకేసారి ధ్వంసం చేసినవి.

న్యూయార్క్‌కు ఠాంట్ తిరిగిరాక

న్యూయార్క్, సెప్టెంబర్ 16: భారత్ పాక్ ప్రభుత్వాధినేతలతో చర్చలు జరిపి సమితికార్యదర్శి ఉథాంట్ నేడిక్కడకు తిరిగి వచ్చారు. భద్రతామండలి అధ్యక్షుడు, తదితర ప్రముఖులు విమానాశ్రయానికి వచ్చారు.

భారత్‌పై దాడిచేయదని తాను విశ్వసిస్తున్నానని అయన చెప్పారు.

మనం అప్రమత్తతతో వున్నామని, మనపై దాడిజరిగితే కృతనిశ్చయంతో మన స్వాతంత్ర్య రక్షణకు పోరాడగలమని శ్రీ శాస్త్రి హామీ ఇచ్చారు. (పెద్దగా హర్షధ్వానాలు)

చైనా బలాన్ని చూసి మనం భయపడేది లేదని మన ప్రాదేశిక సమగ్రత పరిరక్షణను కృతనిశ్చయంతో కొనసాగించగలమని హర్ష ధ్వానాలమధ్య శ్రీ శాస్త్రి చెప్పారు.

నేటి ఉదయం చైనానుంచి అందిన పత్రంలోని భాగాలను శ్రీ శాస్త్రి చదివారు. సిక్కిం సరిహద్దు పొడవునా, టిబెట్‌లో భారత్ రక్షణ స్థావరాలు నెలకొల్పినట్టు చైనా ఆరోపిస్తూ, మూడురోజులలోగా వాటిని తీసివేయాలని పేర్కొన్నది.

చైనా—భారత్ సరిహద్దులోను, చైనా—సిక్కిం సరిహద్దు పొడవునా, భారత దళాలు తాము చేస్తున్న కార్యకలాపాలను ఖండిస్తూ, తన కపట నాటకాన్ని కొనసాగిస్తున్నదని చైనా తన ప్రకటనలో పేర్కొన్నది.

చైనా తన పత్రంలో ఇంకా ఇలా పేర్కొన్నది : 1962 లో చైనా యుద్ధవిరమణ చేసి, భారత్‌నుంచి తన బలాలను ఉపసంహరించుకున్న తర్వాత భారత్ చైనా భూభాగంపైనా, గగనతలంపైనా 300 సార్లు అతిక్రమణలు గావించింది. చైనా విరసన పత్రాలు, హెచ్చరికలను భారత్ ఖండిస్తూ వచ్చింది. రక్షణ స్థావరాలపై భారత్—చైనాలు సంయుక్తంగా తనిఖీచేయాలన్న ప్రతిపాదనను చైనా నాలుగుసార్లు చేసినా, భారత్ తిరస్కరిస్తూ వచ్చింది."

తటస్థ పరిశీలకుండ్వారా ఈ విషయం పరిష్కారం కావాలని, భారత్ ప్రభుత్వం సూచిస్తూ, భారతసేవలు సిక్కిం—చైనా సరిహద్దును ఎన్నడూ అతిక్రమించలేదని, చైనావైపున భారత్ ఎన్నడూ రక్షణ స్థావరాలు ఏర్పాటు చేయలేదని లజ్జారహితంగా భారత్ పేర్కొంటూ వచ్చిందని పెకింగ్ తన పత్రంలో పేర్కొన్నది. భారత్ అబద్ధాలు ఎవరినీ మోసం చేయజాలవని చైనా అన్నది.

చైనా—సిక్కిం సరిహద్దు పొడవునా ముఖ్యమైన కనుమలలో భారత్ 56 సైనిక స్థావరాలు నెలకొల్పినట్టు చైనా ఆరోపించింది.

గూడచారిఘర్షణ నిమిత్తం, కవ్వింపుచర్యల నిమిత్తం చైనా భూభాగాన్ని అతిక్రమించవలసిందిగా తన సేనలకు భారత ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని కూడా చైనా తన పత్రంలో ఆరోపించింది.

చైనా పత్రాన్ని విశ్లేషిస్తూ ప్రధాని ప్రకటన చేసిన అనంతరం చర్చ వాయిదా పడింది.

దినఫలం

రాశుల వ్యవహారాలు: సెప్టెంబరు 18 శుక్రవారం ఉదయం గం. 6.12 వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. నక్షత్రం మంచిది. 19 ఆదివారం— మంచిది కాదు.

18-9-1965 శనివారం

[శ్రీ సం 1887 భాద్రపద మాసం27]

మేషం

భారీయెత్తున చేసే వ్యాపారాల్లో మీరు ఆలోచనలు అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. వృత్తి రీత్యా మీకు ముందు ఉద్యోగంచేసిన వ్యక్తులను కలుసుకొంటారు. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. భరణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

వృషభం

రావలసిన డబ్బు సమయానికి అందడం వలన అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తి కరంగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో కొంచెం శ్రమ కలిగి నాటుదకు మీ కృషి ఫలిస్తుంది. మృగశిర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

ఈ దినం ఉదయం కూడా బాగా ఉండదు. కాని సాయంత్రానికి అన్ని వ్యవహారాల్లోను అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. వ్యాపారంలో మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. దైవకార్యాలు నిరాటంకంగా నెరవేరతాయి. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు ఉదయం పూర్తి చేయడం మంచిది. సాయంత్రానికి ఆకస్మికంగా చికాకులు కలుగుతాయి. వృత్తిరీత్యా చేసే ప్రయాణాల్లో ప్రయోజనం కంటే ప్రయాస అధికంగా ఉంటుంది. పుష్యమీ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

వృత్తి వ్యాపారాల్లో మీరు యిదివరకు ప్రారంభించిన వ్యవహారాలను పూర్తి చేయడానికి యిప్పుడు అవకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహిత్యకారంగాల్లో కృషి చేసేవారికి యోగవంతమైన సమయం. మఘ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

ఆదాయం మామూలుగానే ఉన్నా వృత్తి వ్యాపారాల్లో గౌరవ ప్రతిష్ఠలు బాగా ఉంటాయి. ఇంతవరకు మీ పట్ల ముభావంగా ఉన్నవారు కూడా [illegible] అభిప్రాయాల్ని గౌరవిస్తూ [illegible] పోలాలు జరుగుతుంటాయి. చిత్తా నక్షత్ర

-ఆంధ్రప్రదేశ్

టెండరు నోటీసు

1965—66 సం. నకు సుమారు రు. 20,000—00ల విలువగల పలు గ్రామము, పల్లంబుచేయుటకు, 15.10.65 సాయంత్రము 3 గం. వరకు, గివన్నమెంటు బ్యాకను ఫ్యాక్టరీ, మూపరిం టెండెంటుగారివద్ద సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజున పాడరైన టెండరర్ల సమక్షములో, టెండర్లు 3—30గం. తెరువబడును. టెండరు షెడ్యూలు (1కి, రు. 5—10), 20.9.65నుండి అమ్మబడును. ఇతర వివరములు ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును.

(సం) యస్. యస్. కృష్ణమూర్తి,
మూపరిం టెండెంటు,
ప్రాంతీయ సీమందుల మాంసాభివృద్ధి కేంద్రము, గన్నవరము, కృష్ణాజిల్లా (ఆ.ప్ర.)

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్ కిట్ హౌస్, 4వ అంతస్తు, దివ్యపాదారోడ్, బాంబే—1.
పోర్టు బ్లయర్/మద్రాస్

M. V. 'అండమాన్స్'

పై నౌక ప్రయాణికులతో పోర్టుబ్లయర్ నుండి 17-9-65 తేదీన ఉ. 10 గంటలకు మద్రాస్ చేరును. నౌక రేవు చేరిన వెంటనే ప్రయాణికులు నౌకనుండి దింపబడుదురు. పెయింటింగ్ తేదీకి 2 దినములు ముందుగానే ప్రయాణికులు తమ టిక్కెట్లను తీసికొనవలెను. ఇతర వివరములకు ఏజెంట్లతో సంప్రతించండి.

ఏజంట్లు :
ఎ. సి. ఎ. కేక్ మహమ్మద్ కాదర్ అండ్ కో.
—41, లింగిటెట్టవీధి, మ దాసు—1
ఫోన్ 22761 తంతి : 'SHIPINDIA

జనరల్ జయంతనాథ్ చౌధురి
భారత సైన్య దళాధినేత.

వైస్ అడ్మిరల్ బి. ఎస్. సోమన్
భారత నౌకాదళాధినేత.

ఎయిర్ మార్షల్ అర్జన్‌సింగ్.
భారత విమాన దళాధిపతి.

రెండున్నర నిముషాలలో 14 శత్రుటాంకులు విధ్వంసం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17 : ఎమెరికాలో తయారైన 14 పాకిస్తాన్ టాంకులను మనసేనలు రెండున్నరనిముషాలలో విధ్వంసం చేయడంజరిగింది.

సియాల్‌కోటు రంగంలో భారతీయ సైనికులు సాధించిన విజయాలన్నిటిలో ఇది రికార్డును నెలకొల్పింది. మన సైనికులు సియాల్‌కోటు—పాస్రూర్ రైలుమార్గంపై అధికృతను సంపాదించి నిలకడగా పురోగతిని సాధిస్తున్నారు.

సియాల్‌కోట్ రంగంలో నిన్న మొత్తం 30 పాకిస్తానీ టాంకులు ఆటను మన వారు కట్టించారు. ఇందులో పాక్షింటిని పూర్తిగా పనిచేసే స్థితిలో మనవారు స్వాధీనం చేసుకున్నారు.

పార్లమెంటు సమావేశం పొడిగింపుకు విజ్ఞప్తి

త్వరలోనే ప్రభుత్వ నిర్ణయం ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 : పార్లమెంటు ప్రస్తుత సమావేశాన్ని వచ్చే శుక్రవారమునాడు వాయిదా వేయడానికి లోక్‌సభలో సభ్యులు నేడు తమ వ్యతిరేకతను తెలిపారు.

పాకిస్తాన్‌తో ప్రస్తుత పోరాటం కొనసాగినంతవరకు ఉభయ సభల సమావేశం నిరంతరాయంగా కొనసాగాలని వారు కోరారు.

చైనా—సిక్కిం సరిహద్దులో భారత సైనిక స్థావరాలను మూడు రోజుల లోగా లొంగించివేయాలని భారతప్రభుత్వానికి చైనాప్రభుత్వం చేసిన తుది హెచ్చరికవల్ల పరిస్థితి మరింత తీవ్రతర మయినదని అంటుచేత ఈ క్లిష్ట సమయంలో పార్లమెంటు సమావేశం వాయిదా వేయడం మంచిదికాదని వారు గట్టిగా కోరారు.

దానికి పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా, జవాబిస్తూ, సమావేశం పొడిగింపుకు ప్రధానమంత్రి సుముఖంగా లేరన్నారు. ఏదివైనా సభ్యుల అభిప్రాయాన్ని ప్రధానికి తెలియజేయగలమని, ప్రభుత్వ నిర్ణయాన్ని త్వరలోనే ప్రకటించగలమని అయన చెప్పారు.

ఎప్పటి శుక్రవారమునాడు పార్లమెంటు సమావేశాన్ని వాయిదా వేయడంలోగల మంచి చెడ్డలను గురించి సభలో 30 నిముషాల సేపు చర్చ జరిగింది.

ప్రతిపక్ష సభ్యులలో సంప్రతింపులుండాయుద్ధవిరమణ విషయమై ప్రభుత్వం ఏలాంటి నిర్ణయానికి రాకుండా ఉండే నిమిత్తం ఈ మధ్య కాలంలో ప్రతిపక్ష సభ్యులకు సంగతి సందర్భాలను వివరించేందుకు ప్రభుత్వం ఏవైనా ఏర్పాట్లు చేస్తుందా అని శ్రీ హెచ్.వి. కామత్ అడిగారు. కచ్ ఒప్పందం విషయమై జరిపిన తతంగం పునరావృతం కారాదని ఆయన అందోళనను వ్యక్తం చేశారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎస్.ఎం. బెనర్జీ ప్రసంగిస్తూ, చైనా హెచ్చరిక వల్ల ఏర్పడిన కొత్త పరిస్థితి ప్రస్తుత సమావేశాన్ని మరికొన్ని రోజుల పాటు పొడిగించాలని, ఇలా పొడిగించినట్లయితే సభ్యులు తమ దినచర్య భళ్ళాన్ని వదలుకొనగలరని చెప్పారు. [illegible] శ్రీ హిరేన్ ముఖర్జీ, మాట్లాడుతూ, సమావేశాన్ని కొంచెం రోజులపాటు పొడిగించడం వల్ల ఏదో లాభంలేదని అన్నారు.

చైనా చేసిన తుది హెచ్చరిక ఫలితంగా పరిస్థితి మరింత తీవ్ర రూపాన్ని ధరించినదని, దీనిదృష్ట్యా పార్లమెంటు ఏకగ్రీవాని ప్రాయం నిరంతరంగా జరిపడం చాలా ముఖ్యమని శ్రీ నాథ్‌పాయ్ (పి.ఎస్.పి.) చెప్పారు.

చైనా హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

సిక్కిం సరిహద్దుకు ఆవల చైనా భూభాగంలో భారతదేశం అక్రమంగా ఏర్పాటుచేసిన సైనిక స్థావరాలను గురించి ఉభయ దేశాలు సంయుక్తంగా దర్యాప్తు జరపాలని చైనా ప్రభుత్వం నాలుగుసార్లు ప్రతిపాదించినదని, కాని ప్రతిసారి భారత్ ఈ ప్రతిపాదనను తిరస్కరించిందని లేఖలో పేర్కొన్నారు.

చైనా—సిక్కిం సరిహద్దుకు ఆవల చైనా భూభాగంలోను, సరిహద్దు మీదను భారత సైన్యం పెద్దవి, చిన్నవి మొత్తం 56 సైనిక స్థావరాలను నిర్మించాయని లేఖలో వాదించారు. చైనా—సిక్కిం సరిహద్దు పొడవునా గల ముఖ్యమైన మార్గాల పైన ఈ నిర్మాణం జరిగిందని, ఆ విధంగా చైనా భూభాగాన్ని భారత్ కొంత కబళించి, చైనా సర్వ సత్తాక ప్రతిపత్తిని ఉల్లంఘించినదని లేఖలో ఆరోపించారు.

దీనిపై గతకొంది సంవత్సరాలలోను చైనా ప్రభుత్వం భారత ప్రభుత్వానికి 13 సార్లు విజ్ఞాపనలు చేసినదని లేఖలో అన్నారు.

కాని భారత ప్రభుత్వం ఈ విజ్ఞాపనలన్నింటిని పెడచెవిని పెట్టిందని, చైనా సర్వ సత్తాక ప్రతిపత్తి పట్ల ప్రాదేశిక సమగ్రత పట్ల కనీస గౌరవాన్ని కూడా చూపలేదని లేఖలో పేర్కొన్నారు.

సిక్కిం—చైనా సరిహద్దును తమ సేనలు ఎన్నడూ ఉల్లంఘించలేదని, అంతేకాకుండా అక్కడ తాము సైనిక స్థావరాలను కూడా నిర్మించలేదని భారత్ ప్రకటిస్తోందని, ఇది పచ్చి అబద్ధమని లేఖలో తెలిపారు.

అమెరికా సామ్రాజ్య వాదులు, వారి భాగస్వాములు మద్దతులో భారత ప్రభుత్వం ఎల్లప్పుడూ తన పొరుగు దేశాల పట్ల జాత్యహంకార విధానాన్ని, సామ్రాజ్య విస్తరణ విధానాన్ని అవలంబిస్తున్నదని లేఖలో నిందించారు.

"తాను స్వాధీనం చేసుకున్న ప్రాంతాలన్నీ తనవేనని, తాను కోరుకొన్న ప్రాంతాలన్నీ కూడా తనకు చెందినవేనని భారత దేశం వాదిస్తోంది. దురాక్రమణను సమర్థించుకొంటూ [illegible] చేసే వాదమేయిది.

"[illegible] చైనాపై భారతదేశం [illegible] యుద్ధదాడి జరపనందుకే, భయపడు [illegible] దాడి చేయడానికి ఈ [illegible] తోడ్పడింది." అని చైనా తు[illegible] వాదించింది.

పోరు విరమణకు శాస్త్రితో సమావేశానికి అయూబ్ తిరస్కృతి: భద్రతా మండలికి ఛాంట్ నివేదిక

(న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16)

భారత—పాకిస్తాన్ దేశాలమధ్య జరుగుతున్న పోరాటాన్ని వెంటనే విరమించాలనీ, ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో ముఖాముఖి చర్చలు జరపాలనీ ఉథాంట్ చేసిన సూచనను అధ్యక్షుడు అయూబ్ ఖాన్ తిరస్కరించారు.

భారత, పాకిస్తాన్ దేశాలలో తమ ఒకేసమయ సమావేశాలు జరిపి ప్రధాన కార్యదర్శి, తమ సమావేశం కాగానే భద్రతా మండలికి సమర్పించిన ప్రాథమిక నివేదికలో ఈ విషయం వెల్లడి అయింది.

ఉథాంట్ సెప్టెంబరు 12, 15 తేదీలలో ప్రధాన తేఖలను ఆధ్యక్షులు అయూబ్ ఖాన్ ప్రత్యుత్తరమిస్తూ, "భారత ఉపఖండంలో ప్రస్తుతం ఏర్పడిన ఉద్రిక్తతను మళ్ళీ దాపరించకుండా ఉండేందుకు శాశ్వతమయ, గౌరవప్రదమయిన పరిష్కారానికి దారి తీసే చర్యలు తీసుకొనటం మొదలెట్టనే జరిగితేనే" పోరు విరమణ సౌహార్దం అవుతుందని చెప్పారు. ఈ ప్రత్యుత్తరం ఉథాంట్ నివేదికలో భాగంగా ఉన్నది.

"అలాంటి పరిష్కారం కుదరాలంటే, కాశ్మీర్ వివాదం తుది పరిష్కారానికి దారి తీయగల కట్టుదిట్టమైన యంత్రాంగాన్ని రూపొందించటం అవసరమ"ని కూడా శ్రీ అయూబ్ తెలియ జేశారు.

భద్రతా మండలికి మరొక నివేదిక సమర్పించిన సంగతి కూడా ఉథాంట్ వాగ్దానం చేశారు.

శీఘ్రతరంగా యుద్ధ విరమణ జరిగాలంటూ ఉథాంట్ చేసిన సూచనను పాకిస్తాన్ అంగీకరించే మన్నన, శాంతి సాధన దృష్ట్యా తాను అంగీకరించడానికి భారత్ సుముఖత్వం తెల్పిందనీ, పాకిస్తాన్ ఈ ప్రతిపాదనను ఆమోదించక పోవటమే కాక, శాస్త్రి, అయూబ్ సమావేశం జరగాలని ఉథాంట్ చేసిన మరొక ప్రతిపాదనను కూడా పాకిస్తాన్ పరోక్షంగా తిరస్కరించిందని సమితి ప్రధాన కార్యదర్శి సమర్పించిన ప్రాథమిక నివేదిక తెలియ జేసింది.

వెంటనే పోరు విరమణ జరగాలని, తద నంతరం భద్రతా మండలి తీర్మానాలను దాని సహాయంతోనే అమలు చేయాలనీ సెప్టెంబర్ 12వ తేదీన ఉథాంట్ చేసిన సూచనకు శ్రీ అయూబ్‌ఖాన్ 13వ తేదీన ప్రత్యుత్తరమిస్తూ, పోరు విరమణకు కొన్ని షరతులు పెట్టి ఆ సూచనను తిరస్కరించారని కూడా నివేదిక పేర్కొన్నది. పోరు విరమణ అనంతరం కాశ్మీర్ నుంచి భారత్, వెంచుం, ఆఫ్రికా— ఆసియా రాజ్యాల సేనలతో సహా విదేశాన్ని ప్రవేశ పెట్టటం, సూటు నిబంధనగా స్థానికులతో జరపటం అన్నవి శ్రీ అయూబ్‌ఖాన్ పెట్టిన షరతులని నివేదిక వివరించింది.

భారతదేశం ఉథాంట్ సూచనను ఆమోదిస్తూ, ముందుగా తీసుకోవదగు చర్యలపై తన వైఖరిని స్పష్టం చేసింది. పోరు విరమణ అనంతరం, మళ్ళీ చొరబడటం ప్రవేశానికి అవకాశమిచ్చే ఏర్పాటుకు గాని, ఇదివరకే జరిగిన అతిక్రమణల విషయంలో చర్య తీసుకొనడంపై అవరోధానికి గాని అంగీకరించేది లేదని భారత్ తెలియ జేసింది.

భారత్ పాకిస్తాన్ దేశాలు ఇచ్చిన ప్రత్యుత్తరాలు షరతులు విధించాయనీ, అందువల్ల ఎలాంటి హామీలు ఇచ్చే అధికారం తమకు లేదనీ ఉథాంట్ సూచించగానే, శ్రీ శాస్త్రి వెంటనే ఒక సమాధానం పంపారు. "ఎలాంటి హామీలు ఇవ్వజాలమని మీరు అన్నారు. ఈ సంగతి అవగతం చేసుకున్నాను. నిజానికి హామీలు ఇవ్వవలసిందని నేను మిమ్మల్ని కోరటంలేదు. అయితే మీకు సంబంధించిన కొన్ని ప్రధానమైన విషయాలపై మా వైఖరి ఏమిటో స్పష్టం చేయటం అవసరం. పాకిస్తాన్ ప్రభుత్వం యుద్ధ విరమణను అంగీకరించిందని మీరు భావించగలిగితే, జేషురుతూగా పోరు విరమణను ఉత్తర్వు చేయడానికి నేను సుముఖంగా ఉన్నట్లు నేను పునరుద్ఘాటిస్తున్నాను." అని శ్రీ శాస్త్రి వివరించారు.

పట్టుబడిన పాక్ టాంకు ప్రదర్శన

ఢిల్లీలో ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 : యుద్ధరంగంలో పాకిస్తాన్ దళాం నుండి పట్టుకొన్న ఒక పటాన్ టాంకును న్యూఢిల్లీకి తెచ్చి ప్రజలు చూసేందుకు అనుగుణంగా బహిరంగ స్థల ఆవరణలో ప్రదర్శనకు పెట్టారు. ఈ పటాన్ టాంకు అమెరికాలో తయారయినది.

"మీవాటిని ఎదుర్కొనండి" అనే పేరు మీద ఏర్పాటు చేసిన యీ ప్రదర్శనలో యీ టాంకు ఒక భాగంగా ఉంటుంది.

సీనియర్ మిలిటరీ అధికారులు, సైనికులు యీ టాంకును తీసుకొని ప్రదర్శన స్థలానికి వచ్చినప్పుడు అక్కడ గుమికూడిన వేలాది ప్రజలు అంబరాన్నంటేలా హర్షధ్వానాలు చేశారు. "భారత మాతకు జై" అని పెద్దగా నినాదాలు చేశారు.

Mfs Chandrapraba Cotton Spinning Mills. Chittode P.o (Via ErodeSky)

వైద్యము

[illegible] ఉచ్చపం హిమాలయన్ [illegible] 10-10-65 [illegible]

Manager, Shri Mahatma Sidh Baba Seva Ashram P. O. Chitrakot, U. P.

ఇప్పుడు బాల్చీనిండా వున్న బట్టలను 15 పైసలకే తెల్లగా చేసుకోండి

క్రొత్త ! గ్రామ్ అల్యూమినియమ్ పోయిల్ ప్యాకెట్‌లోనున్న టినోపాల్‌ను మీరు వాడి చూచారా ? ప్యాకెట్ ఒక ఇంచుమించు 15 పైసలు ఖర్చు మాత్రమే అవుతుంది. మరియు అది బాల్చీ నిండానున్న చిన్నటివి — షర్టులు, చీరలు, రవికలు, బ్రౌజర్లు, టువ్వెల్లు మొదలైన వాటిని తెల్లగా చేయును. టినోపాల్ పైజామాలు పట్టలేవో, హోని కలుగకుండా, సూటు మరియు రయాన్ బట్టలను తెల్లగా చేయును. ఇవ్వాళే, మీ కోసం టినోపాల్ ప్యాకెట్ కొనుక్కోండి !

టినోపాల్ అన్నిటికన్న అధికంగా తెల్లగా చేయును

సిబా-గైగీ ఇండియా లిమిటెడ్, పి. ఎస్. ఎ. బాంబే, స్విట్జర్లాండ్ యొక్క రిజిస్టర్ చేయబడిన ట్రేడ్‌మార్కు.

సమ్మాట్ స్టీలుగారి లిమిటెడ్, పి. బి. నెం. 995, బొంబాయి-1 బాంబే.

Shipi 8637 TEL.

రస్టన్

విద్యుచ్ఛక్తికి శ్రేయోభివృద్ధికి

హారిజంటల్ అండ్ వర్టికల్ ఇంజనులు ఇండియాలో తయారు



IHR 5½ b.h.p. 550 r.p.m.

మీరు యెల్లప్పుడు సమృద్ధిగా...సంవత్సరమంతా రస్టన్ ఇంజనులో... విద్యుచ్ఛక్తి, శ్రేయోవృద్ధి అంతా మీదే. ఇది మొదటి మీరు ప్రకృతి కలుగుటముపై ఆధారపడ నక్కర లేదు. మీకు విద్యుచ్ఛక్తి కోతలేవుండవు. మీ వద్ద రస్టన్...సంపూర్ణ విశ్వాస ముంచదగిన రస్టన్ యెడతెగక విద్యుచ్ఛక్తి రస్టన్ మీ వద్ద వున్నదో...రస్టన్‌తో మీరు బీడు భూములను పంట పొలములుగా మార్చి నిండు పంటలు పొందవచ్చును. మీ వ్యావసాయక పారిశ్రామిక ఫలితము సమృద్ధిగా పొందగలరు. నేర్పుగ, పొదుపుగ, సమృద్ధిగ పనిచేసే రస్టన్ హారిజాంటల్. మరియు వర్టికల్ ఇంజనులు అనేక విధములైన వ్యావసాయక, పారిశ్రామిక ప్రయోజనములకొఱకు వాడవచ్చును. గ్రీవ్స్ వారుచేసే అమ్మకం-తరువాత-సర్వీసుతో రస్టన్ ఇంజనులు మీ ఇంటిముందుకు విద్యుత్తు శ్రేయోభివృద్ధి తేగలవు.



IVTH 7½ b.h.p. 1500 r.p.m.

ఇంజనుల వివరములు: హారిజాంటల్ 5½-18 bhp వర్టికల్ (స్థిరతో చల్లబడునవి-గాలితో చల్లబడునవి) 5-75 bhp

గ్రీవ్స్ కాటన్ అండ్ కంపెనీ లి
19 సెకండ్ లైన్ బీచ్ మద్రాస్ 1
ఇండియా హౌస్ ట్రిటి రోడ్ కోయంబత్తూరు

Gjanta/GC/63-B TEL

ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ప్రభుత్వములు ఈ ఇంజనులను ఆమోదించియున్నవి.

గ్రీవ్స్ కాటన్ & కంపెనీ లిమిటెడ్ వారి అంగీకారము గల డీలర్లు.

మద్రాస్ స్టేట్ : (1) రాజారామ్ ట్రేడర్స్, 38, ప్రకాశిక్ రోడ్, తిరుచ్చి—1. (2) బిల్సన్ & కంపెనీ, జేన్‌రోడ్, నాగర్‌కోయిల్. (3) కే.యస్. సెల్లకుమారస్వామి, గౌండర్, ఈరోడ్.

ఆంధ్రప్రదేశ్ : (1) అగ్రిబిజినెస్ & ఇండస్ట్రియల్ ఇంజనీరింగు కంపెనీ, హెయిస్‌రోడ్, కాకినాడ. (2) సర్కార్స్ అగ్రో మిల్‌స్టోర్స్, కాన్వెంట్ పేట, విజయవాడ. (3) శివ ఇంజనీరింగ్ కంపెనీ, స్టేషన్‌రోడ్, గుంటూరు—1. (4) లిలయన్స్ ఇంజనీరింగ్ వర్క్స్, అప్పాజీ గంజి, హైదరాబాదు (ఎ. పి). (5) ఎ. శ్రీనివాసులు, వి. రామకృష్ణమ్మ, ఆటోమొబైల్ డీలర్, బిమ్మం. (6) హింద్ ఇంజనీరింగ్ కంపెనీ, జయప్రకాశ్ నారాయణరోడ్, వరంగల్. (7) కాకతీయఆటో & జనరల్ ఇంజనీరింగ్ కంపెనీ, జయప్రకాశ్ నారాయణరోడ్, వరంగల్ (8) శ్రీ భద్రి హార్డ్‌వేర్ మార్ట్, గాంధిబజార్, అనంతపూరు—1 (9) ఎస్. పి. సుబ్బయ్య, పై. సి. స్ట్రీట్, కడప. (10) పిడిక్ & కంపెనీ, 253/14, పైరోడ్, చిత్తూరు. (11) చందూలాల్ టి. ఫరిఖ్ (ప్రైవేట్) లిమిటెడ్, జెబిరోడ్, నిజామాబాద్.

మైసూరు స్టేట్ : (1) దునంగ్ ట్రేడర్స్, శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీరోడ్, బెల్గాం. (2) సదాజీ ఎం. సింధీ (టోల్‌నూర్), బిజపూర్. (3) న్యూ కర్నాటక్ ఆటోమొబైల్స్, సెహ్రూగంజి, గుల్బర్గా. (4) రాయల్ మెషిన్‌టూల్స్, స్టేషన్‌రోడ్, రాయచూరు. (5) సిద్దిక్ & సన్స్, మొహమదాబాద్, బీదర్. (6) కాట్‌మేక్ ప్రైవేట్ లిమిటెడ్, పి. బి. నెం. 16, లామింగ్‌టన్‌రోడ్, హుబ్లి. (7) కాట్‌మేక్ ప్రైవేట్ లిమిటెడ్, పి. బి. నెం. 13, దావణగిరి. (8) కాట్‌మేక్ ప్రైవేట్ లిమిటెడ్, బ్రూస్‌పేట, బళ్ళారి. (9) పైనీర్ ఇండస్ట్రియల్ సప్లయిస్, పి. బి. నెం. 559, బెంగుళూరు—2. (10) సుబ్రాయ నాయక్, కంటోన్‌మెంట్, మంగుళూరు—1.

అరబ్ రాజ్యాలకు ఢిల్లీ హెచ్చరిక

భారత్-పాక్ పోరాటంపై సంప్రదింపుల సభ చర్చించరాదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:

ప్రస్తుతం కాశ్మీర్ కాలో సమస్య వేగిపోవుతున్న అరబ్ రాజ్యాధినేతలు తాము ఇంతవరకు అనుసరిస్తూ వచ్చిన సంప్రదాయానికి విరుద్ధంగా కాశ్మీర్ సమస్యనుగూర్చి చర్చించి తదితర భారతి పాకిస్తాన్ సమస్యలనుగూర్చి చర్చించకుండా ఉండాలని తాము కోరుతున్నట్లు భారతి ప్రభుత్వం గత రెండు రోజులలో ఇక్కడి అరబ్ రాజ్యాల రాయబారులకు తెలియజెప్పింది.

విదేశ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ గత రెండు రోజులలో ఈ రాయబారులను విడివిడిగా కలుసుకుని, భారత—పాకిస్తాన్ సమస్యలపై అరబ్ రాజ్యాధినేతలు ఇటీవలకూ అనుసరిస్తూవచ్చిన సంప్రదాయాన్ని వారి దృష్టికి తెచ్చారు.

అరబ్ రాజ్యాధినేతలు ఏ కారణంచేతనైనా, ఈ సమస్యను ఇప్పుడు పరిశీలించదలిస్తే, ఆగస్టు 25వ తేదీ అనంతరం పాకిస్తాన్ వేలాది సాయుధ దుండగులను పంపటంవల్ల ప్రస్తుతం జరుగుతున్న పోరాటాన్ని, కాశ్మీర్ ప్రతిపత్తికి సంబంధించిన సమస్య నుంచి విడనర్చి చూడాలనికూడా శ్రీ దినేశ్ సింగ్ చెప్పారు.

భారత—పాకిస్తాన్‌ల మధ్య పోరాట విరమణ జరగాలని అరబ్ రాజ్యాధినేతలు విజ్ఞప్తిచేస్తే భారతదేశానికి ఎలాంటి అభ్యంతరంలేదనీ, అలాంటి చర్యకు భారత్ ఇటీవరకే అంగీకరించిందనీకూడా వివరించారు.

ఇరాన్, టర్కీ రాయబారులనుకూడా నిన్న విదేశాంగశాఖ కార్యాలయానికి రప్పించి, భారత—పాకిస్తాన్ దేశాల పోరాటంలో ఇరాన్, టర్కీ ప్రభుత్వాలు ఏదో ఒక పక్షంవైపు మొగ్గుచూపుతున్నట్లు కనిపించే చర్యలేవీ తీసుకోవద్దనీ స్పష్టంచేయటం జరిగింది.

ఈ రాజ్యాలు పాకిస్తాన్‌కు ఎలాంటి సహాయాన్ని అందజేసినా అది తనపట్ల శత్రుచర్యగా భారత్ పరిగణించగలదని, ఆ రాయబారులకు చెప్పటం జరిగింది.

టెహరాన్, అంకారాలలోని మన రాయబారులను ఆయా ప్రభుత్వాధినేతలను కలుసుకుని భారతప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయవలసిందని, ఆదేశించారు.

మలేసియా హైకమిషనర్‌కూడా విదేశాంగశాఖ అధికారులను కలుసుకున్నారు. మలేసియా ప్రభుత్వం భారత దేశానికి వ్యతిరేకమైన ప్రకటన చేయటంకాని, చర్యకు పాల్పడటంగాని జరుగలేదని ఆయన చెప్పినట్లు తెలిసింది.

రాష్ట్రంలో రేషనింగ్

6 ఔన్సుల బియ్యం 2 ఔన్సుల గోధుమ: ప్రభుత్వ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 16: రాష్ట్రంలో రేషనింగ్‌ను ప్రవేశపెట్టడానికి సంబంధించి నిన్న చేసిన ప్రకటనలో ఒక పొరపాటు దొర్లిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. అనంతరామన్ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

నెలకు 200 లోపు ఆదాయం గల వారికి 8 అవున్సుల బియ్యం రెండు అవున్సులు గోధుమ, తక్కిన వారికి 6 అవున్సులు బియ్యం, 2 అవున్సులు గోధుమ యిస్తారని ప్రధాన కార్యదర్శి తెలియజేశారు.

కేమెల్ ఇంకు

అదృష్ట జీవితమున్నదా?

తెలుసుకోవేరు పోస్టుకార్డుపై ఒకపండు పేరు, సుమారు వయస్సు, పూర్తి పేరు, అడ్రసుతో వ్రాసి పంపండి. పేరర జ్యోతిషశాస్త్ర ప్రకారం వ్యాపారం, ఉద్యోగం, వ్యవహారములు, వివాహం, సంతానం, స్త్రీ సుఖములు, లాటరి, అదృష్ట ఘడియలు, దూరయాత్రలు వగైరా వివరములు 12 నెలలకు క్లుప్తముగా వ్రాసి రు. 2—75కు వి.పి. చేయబడును. వంశపారంపర్యంగా ప్రఖ్యాతిచెందిన—

ఎం షరీఫ్ జ్యోతిషి
పొత్తూరుపేట, గుంటూరు (ఎ.పి.)

తెల్ల వెంట్రుకలుండవు

పోగడడం మాకు ఇష్టంలేదు కాని "మా కేష్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్లవానిని నల్లగా మార్చి, ఆటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కంటెమి పుష్కిపరుచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు 10/-

Punjab Ayurved Bhavan (65)
P. O. Katri Sarai (Gaya)

పండిత డి. గోపాలాచార్యులవారి
శివామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

పెంటపాడు పంచాయతీ రీ టెండరు నోటీసు

ఈ దిగువ షెడ్యూలులో వివరించిన అయిటములు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు తి. 27—9—1965 సం. రం తేదీ సాయంత్రం గం. 2—00 వరకు పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం తాలూకా పెంటపాడు పంచాయతీ కార్యాలయములో పనిచేస్తున్న కార్యనిర్వాహకోద్యోగికాని, వారిచేత అర్హతపొందిన మరియొకచోటగాని తీసుకొనబడి, అదే రోజు సాయంత్రం గం. 2—30 లకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో తెరవబడును. ఆలస్యముగా వచ్చిన టెండర్లు నిరాకరించబడును. టెండరు షరతులు, తదితర వివరములు పని వేళలలో పై కార్యాలయము నుండి తెలుసుకొనవచ్చును. షెడ్యూలులో చూపబడిన ధరలకు మొత్తం వెల్లించి రశీదు టెండరుతో జతపర్చవలెను.

షెడ్యూలు

క్ర. నెం.	అయిటముపేరు	విపరణ (సైజు)	కావలసిన సంఖ్య	ధరావతు. మొత్తం
1.	R.C.C. పైపులు	6'—0 x 1'—0	37	
2.	—డిటో—	6'—0 x 1—6"	4	రూ. 60/-
3.	—డిటో—	6'—0 x 0—9"	1	
4.	—డిటో—	6'—0 x 0—6"	1	
		మొత్తం ...	43	

(సం) లంక భాస్కర రామమూర్తి కార్యనిర్వాహకోద్యోగి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రోడ్లు మరియు భవనముల డిపార్టుమెంటు

చిన్న టెండరు నోటీసు

నిలువబడిన టెండరు కాంట్రాక్టు పద్ధతి టెండర్లు 'ఏ' క్లాసు కంట్రాక్టర్ల పద్దు క్రింద యీదిగువ కనపరచిన పనులకుగాను కడప—రోడ్లు మరియు భవనములు సూపరింటెండింగు యింజనీరుగారికే 9—10—65 తేదీ సాయంకాలము గం. 4—30 వరకు తీసుకొనబడును. టెండర్లు అదేరోజు సాయంకాలము గం. 4—45 లకు తెరువబడును.

(2) టెండరు ఫారము వగైరాలు ఆఫీసు పనిచేయు కాలములో తి 6—10—65 నుండి 8—10—65 తేదీ సాయంకాలము గం. 5 00 వరకూ అమ్మకపు పన్నుతో సహా టెండరు ఫారముయొక్క దిగువ సూచించిన ఖరీదు మొత్తమును ఆఫరు కాలములో చూపిన రోడ్లు మరియు భవనములు శాఖ యెగ్జిక్యూటివ్ యింజనీయరు గారివద్దకు III అదర్ రెమిటెన్సు (III Other Remittances) క్రింద చలాను కట్టి సదరు చలాను జత పరచి దరఖాస్తు సూపరింటెండింగు యింజనీయరుగారి ఆఫీసుకు పంపి టెండరు ఫారమును పొందవచ్చును. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

(3) దరావత్తు సొమ్ము దిగువ కనపరచిన పనులకుగాను ఆంధ్రా రోడ్లు మరియు భవనములశాఖ యెగ్జిక్యూటివు పద్దుకు రెవెన్యూ డిపాజిట్టు (Revenue Deposit) క్రింద కట్టి సదరు చలాను టెండరు ఫారముల కొరకు యిచ్చే దరఖాస్తునకు జతపరచిన గాని టెండరు ఫారము యివ్వబడదు.

వరుస నెం.	పని వివరము	టెండరు ఫారము ఖరీదు	ప్రథమ దరావత్తు సొమ్ము	కంట్రాక్టు కాలపరి కాలపరిమితి	డివిజనలు ఇంజనీ
		రు. పై.	రు.		
1.	ఫ్లడ్ డేమేజి రిపేర్లు 181/3—4 మైళ్లు చిత్తూరు కర్నూలు రోడ్డునందు.	25 50	2245	9 నెలలు	నంద్యాల
2.	చిత్తూరు కర్నూలు రోడ్డు మైలు116/0నుండి120/0 వరకు రోడ్డు వెడల్పు చేయుట	25- 50	4700	12 నెలలు	కడప
3.	చిత్తూరు కర్నూలు రోడ్డు మైలు 218/0 నుండి 223/0 వరకు రోడ్డును వెడల్పు చేయుట.	25 5	2800	12 నెలలు	కర్నూలు
4.	కర్నూలు గుంటూరు రోడ్డు 2/0 నుండి 7/0 మైలు వరకురోడ్డువెడల్పుచేయుట	25—50	4000	12 నెలలు	కర్నూలు
5.	కర్నూలు బళ్ళారి రోడ్డుమైలు 2/0 నుండి 7/0 మైలు వరకురోడ్డువెడల్పుచేయుట.	25—50	4150	12 నెలలు	కర్నూలు
6.	కంబం పామేల్లి రోడ్డులో 7/2 మైలు నందు ఇంపలేరు మీద బ్రిడ్జి కట్టుటకు.	25 50	2800	12 నెలలు	నంద్యాల
7.	గుడియాతం, వి. కోటరోడ్డు 43/3 నుండి 50/7 మైలు వరకు యింప్రూవు చేయుట.	25 50	4700	12 నెలలు	చిత్తూరు
8.	ఎర్రేడుగూడూరు రోడ్డు 11/ మైలులో బ్రిడ్జికట్టుట.	5 5	4120	12 నెలలు	చిత్తూరు
9.	ఆదోని ఎమ్మిగనూరు రోడ్డు మై 0/5 నుండి 4/0వరకు రోడ్డు వెడల్పు చేయుట.	25 50	2650	9 నెలలు	కర్నూలు
10.	నెల్లూరు బళ్ళారి బాంబేరోడ్డు మై 110/ నుండి120/ వరకురోడ్డువెడల్పుచేయుట	25 5	4.5	12 నెలలు	కడప
11.	స్పెషల్ రిపేర్లు — కనిగిరి బద్వేలు రోడ్డులో మై 23/0 నుండి 25/0 మైలువరకు.	25- 50	4780	12 నెలలు	నెల్లూరు

కడప సర్కిల్ కడప. } సూపరింటెండింగ్ ఇంజనీరు, (రోడ్సు అండ్ బిల్డింగ్స్.)

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone Vijayawada 2667 2660.

చివరకు మిత్రసాయానికి
ఫిలిప్స్
PHILIPS
ల్యాంపులు మరియు లైటింగ్ సరంజామానే
కోరండి





IWTP 1973

అధికారంపొందిన ఫిలిప్స్ లైట్ డీలర్లు:

సూపర్ సింగపూర్ ప్రైవేట్ లిమిటెడ్, 17/76 పై.వి. స్ట్రీట్, కడప.

సాయినాథన్ & కంపెనీ, ట్రంక్ రోడ్, నెల్లూరు.

విజయ & కంపెనీ, మెయిన్ రోడ్, గుంటూరు.

ఎలెక్ట్రికల్ ఎంపోరియమ్, రాష్ట్రపతి రోడ్, రణుకు.

వాసవి జనరల్ ట్రేడర్స్, లిమ్మన్‌చర్ల, గుంతకల్.

అసోసియేటెడ్ కమ్మర్షియల్ కార్పొరేషన్, 80-8-3, దాబా గార్డెన్స్, విశాఖపట్నం-4.

మధు రేడియో హౌస్ సిటీ మార్కెట్, మెయిన్ రోడ్, కాకినాడ

మోడరన్ ఆటో స్టోర్స్, కాన్వెంట్ స్ట్రీట్, విజయవాడ.

మ్యాన్స్‌ఫీల్డ్

కండ బలంగల ట్రైక్



అధిక బలం, అధిక భద్రత, అధిక మైళ్ల నడక కోసం

ట్రక్ టైర్ నుంచి మీకు ముఖ్యంగా కావలసింది ఏమిటి? దృఢత్వం, గట్టితనం...కండబలం! అంటే మీకు కోరేది, మ్యాన్స్‌ఫీల్డ్...కండబలంగల టైర్. మ్యాన్స్‌ఫీల్డ్‌ను ఎంతో జాగ్రత్తగా చేసిందీ మీదట మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ తయారుచేసింది. అది భారత దేశపుదారి శక్తివాటిలో అధునాతనమైనది అని మీకు తోస్తుంది. ఇవన్ని ప్రతి టైర్‌కున్న ప్రత్యేక శ్రద్ధ వహించబడుతుంది. ఆ శ్రద్ధ నిశిష్టత గురించియేగాని, సంఖ్య గురించి కాదు. రోజుకు ఎన్ని టైర్లు నిర్మించబడుచున్నవా అను విషయం లెక్కలేదు...కాని ప్రతి ఒక్క టైరును పరిపూర్ణతగల ఉత్తమమైనదగుటయే ముఖ్యాంశం. ప్రమాణమును నిలిపియుంచుట వల్లను, అందితమైన శోధనవల్లను మీరుకొనే ప్రతి మ్యాన్స్‌ఫీల్డ్ టైరును మీకు అధిక బలమును...అధిక భద్రతను, అధికమైల్ నడకను, ఎక్కువసార్లు రీట్రేడ్ చేయు అనుకూలతను, అధిక బడువును మోసే శక్తిని సమకూర్చుచున్నది. కండబలం గల ట్రక్ టైర్లు కావాలంటే మీరు కొనవలసింది మ్యాన్స్‌ఫీల్డ్...అమెరికన్ సాంకేతిక నైపుణ్యమునుసారం నిర్మింపబడినవి.

మ్యాన్స్‌ఫీల్డ్ టైర్లు అనేక వివిధరకములు:

ట్రక్‌లకు: 'మల్టిమైల్', 'హై-బార్', మరియు శాశ్వతము: 'ట్రిప్-ట్రెడ్' ఇంకా స్కూటర్‌లకు మరియు మోటార్ సైకిళ్లకు టైర్లు గలవు.

ప్రత్యేకజాగ్రత్తలు చేయబడిన స్టోర్స్: ప్రతి మ్యాన్స్‌ఫీల్డ్ టైరుకు గంధపు, ఆ టైరుకు నిర్మాణమందరి రోటు రేడియ గ్యారంటీ ఇవ్వబడినది.

మ్యాన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ యు. ఎస్. ఎ. వారి సహకారంతో మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ చేత నిర్మింపబడినవి.

MRF

కొన సంవత్సరముల ట్రైల్ నిర్మాణ అనుభవం గల కంపెనీ

లింటాస్-MSF 1-145 TL



సిడెడీ : వెంకటనారాయణ ఫిల్మ్స్ రిలీజ్